పత్రికా ప్రకటన

# పుష్ప సోయగాలు భేష్

## విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా పుష్ప ప్రదర్శన

రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు

వీఎంఆర్డీఏ, డిసెంబర్ 28: విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా పుష్ప ప్రదర్శన నిలుస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. శనివారం డా.వై.ఎస్.ఆర్. సెంట్రల్ పార్క్ నందు ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శనను మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ పార్లమెంట్ సభ్యులు విజయ సాయిరెడ్డి , ఏం.వి.వి సత్యనారాయణ, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు గార్లతో కలసి ప్రారంభించారు. తొలుత పార్క్ లో నున్న డా.వై.ఎస్.ఆ రాజశేఖర రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. పార్క్ అంతటా తిరుగుతూ పుష్ప ప్రదర్శనను ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు. పలు రకాల పుష్పాలను చూసి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. యోగా హాల్ లో ఏర్పాటు చేసిన వెజ్ కార్వింగ్, డ్రై ఫ్లవర్స్ తో చేసిన ఆకృతులను తిలకించి, మ్యూజికల్ ఫౌంటెన్ వద్ద ఆగి సంగీతాన్ని ఆస్వాదించారు. అనంతరం మంత్రి అవంతి పాత్రికేయుల్తో మాట్లాడుతూ విశాఖ ఉత్సవాలకే ప్రత్యేక ఆకర్షణ గా నిలిచేలా పుష్ప ప్రదర్శన ఉందని అన్నారు. పార్లమెంట్ సభ్యులు విజయ

సాయిరెడ్డి మాట్లాడుతూ  విశాఖ లో  ప్రజలను ఆకట్టుకునేలా ప్రతి రోజు ఏదో ఒక వినోద కార్యక్రమం జరిగేలా చూస్తామని తెలిపారు.

 ఈ పుష్ప ప్రదర్శన  22 ఎకరాల్లో 10 టన్నుల పుష్పాలతో   నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, థాయ్లెండ్ తదితర 20 విదేశీ జాతులు,  కోల్కతా, బెంగూళూర్, ముంబై, హిమాచల్ ప్రదేశ్ తడియ్తుర రాష్ట్రాల నుండి 25  జాతుల పుష్పాలతో 60 లక్షల రూపాయల ఖర్చు తో పుష్ప ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.  తూలిప్స్, ఆర్కిడ్స్, బర్డ్  ఆఫ్ పారడైస్ , లిల్లీలు పుష్ప జాతులుతో ముక్కి మౌస్, నెమలి, గులాబీ , పూల పుట్ట గొడుగులు తదితర పెద్ద ఆకృతులు మిక్కిలి ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు వాసుపల్లి గణేశ్,   విఎంఆర్డిఏ  కమిషనర్ కోటేశ్వర రావు, డి సి సి బి అధ్యక్షులు సుకుమార్ వర్మ, వై.సి.పి ప్రతినిధులు  వంశీకృష్ణ యాదవ్,  కోలా గురువులు , కొయ్య ప్రసాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు

జారీ: పి.ఆర్.ఓ, వి.ఎం. ఆర్ .డి. ఏ